# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 01 జనవరి, 2026 | పేజీలు : 06


## నూతన సర్పంచ్‌లను శాలువాతో సన్మానించిన మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు గట్టమ్మ దేవాలయం దగ్గర మర్యాద పూర్వకంగా కలిసిన తాడ్వాయి మండలంలోని బంధాల గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ మంకిడి శ్రీలత ప్రశాంత్ లింగాల గ్రామ సర్పంచ్ మొగుళ్లపల్లి రవీందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు ను శాలువాతో సత్కరించి సన్మానం చేసి శభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ జిల్లా సీనియర్ నాయకుల ఎర్రబెల్లి మనోజ్ కుమార్ కిసీన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ తాడ్వాయి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి మండల యువజన నాయకులు మర్రి నరేష్ జిల్లా నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనారు.

# బాధ్యులపై కఠిన చర్య తీసుకుంటాం

### హాస్టల్ ను తనిఖీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఎస్సీ బాలికల హాస్టల్ లో హాస్టల్ వార్డెన్ విద్యార్థులను చితకబాదిన ఘటన, హాస్టల్లోకి అపరిచితులు దూరిన ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. జిల్లా కేంద్రం లోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని బుధవారం రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడారు. ఇప్పటికే విద్యార్థిని శతకబాదిన వార్డెన్ భవానిని సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంరక్షణ చర్యలు తీసుకుంటుందని సూచించారు. ఇటీవల జరిగిన ఘటనకు సంబంధించి మంత్రి ఆరా తీశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇకపై ఇలాంటి ఘటనలు ఎట్టి పరిస్థితిలో చోటు చేసుకోవద్దని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలని ఆయన ప్రత్యేకంగా కొంతమంది విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు పలు అంశాలను స్నేహ పూర్వకంగా మంత్రికి తెలిపారు. వసతిగృహంలో ప్రత్యేకంగా విద్యార్థుల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీకి సూచించారు. అలాగే బయటి వ్యక్తులు ఎవరు లోపలికి ప్రవేశించకుండా బందోబస్తుని పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధనకు వ పకడ్బంది పర్యవేక్షణ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో వంట సిబ్బంది సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల యొక్క భద్రత విద్య నాణ్యమైన ఆహారం ఆరోగ్యం...అకౌంటబిలిటీ ఈ ఐదు అంశాలు పై అధికారులు దృష్టి సారించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మంత్రి ఓఎస్డి వై జె విజయ్ కుమార్, పిఆర్ఓ అమృత్ పాల్గొన్నారు.

### రసీదు లేకుండా
# విత్తనాలు విక్రయం

### మొలకెత్తని విత్తనాలతో రైతుకు నష్టం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రసీదు లేకుండా ప్రభుత్వ అధికారులు సబ్సిడీపై విక్రయించిన మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తక రైతు నష్టపోయిన సంఘటన జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై రైతులకు అందిస్తున్న మొక్కజొన్న విత్తనాలు నకిలీవి కావడంతో మొలకెత్తలేదని జాతీయ ఆహార భద్రత పథకం క్రింద నేషనల్ సీడ్స్ కార్పోరేషన్ సంస్థకు చెందిన సిటి 4260 మొక్కజొన్న విత్తనాలు వ్యవసాయ అధికారులు సబ్సిడీపై అందించారని అధికారులను నమ్మి కొనుగోలు చేసిన విత్తనాలు మొలకెత్తక తీవ్రంగా నష్టపోయానని రైతు ఆవేదన వ్యక్తం చేసారు. ఇతర వ్యాపారుల వద్ద కొనుగోలు చేసే విత్తనాలుకు తప్పనిసరిగా బిల్లులు పొందలని సూచించే అధికారులే నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఎవరిని అడగాలని రవిందర్ ఆవేదన వ్యక్తం చేసారు. ఎంతో కష్టపడి వెసిన విత్తనాలు మొలకెత్తక పోగా పెట్టుబడితో పాటు విలువైన సమయం వృధా అయిందని వాపోయారు. విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పై అధికారులతో దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తామని తెలిపారుని రైతు వెల్లడించారు. బాద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ విషయంపై వ్యవసాయ అధికారిణిని ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.




# అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లు

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ :** అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతరకు అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లను పూర్తి చేసి విజయవంతంగా నిర్వహించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ లోని శ్రీ సమ్మక్క, సారలమ్మ ఆలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి జాతర ఏర్పాట్లు, నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం సమీక్షా సమావేశంలో వారు పాల్గొనగా దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, విద్యుత్, ఆర్టీసీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, సాగు నీటిపారుదల, ఎక్సైజ్, అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులతో ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన జాతర ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తిచేసి ప్రశాంతంగా సాగే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. జాతరలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. జాతరకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారు కాబట్టి వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా తగిన స్థలాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు చుట్టుపక్కల రైతులతో మాట్లాడి పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత రైతులకు ఐదు వేల పరిహారం అందజేయాలన్నారు. జాతరకు వచ్చే రహదారులలో మూలమలుపులు ఎక్కువగా ఉన్నాయని వాటి వద్ద తగిన జాగ్రత్త చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. భక్తులు స్నానాలు చేసే ఎస్సారెస్పీ కెనాల్ లో తగిన నీరు ఉండేవిధంగా, అదేవిధంగా అగ్రంపహాడ్ చెరువు వద్ద కూడా సాగునీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమావేశం అనంతరం జాతర ఏర్పాట్లపై సమీక్ష చేసుకుని స్థల పరిశీలన చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సౌకర్యం మెరుగ్గా ఉండాలని, అదనంగా నీటి వసతులు కల్పించాలని మిషన్ భగీరథ శాఖ అధికారులకు సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, ఎక్కడ కూడా విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జాతరలో గుడుంబా ఈ సమావేశంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల ఏసిపి సతీష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారామ్, ఆర్టీసీ డిఎం దరంసింగ్, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు అగ్రంపహాడ్, అక్కంపేట, చౌళ్లపల్లి సర్పంచులు మహేందర్, సాంబయ్య, రాజేశ్వరరావు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సీఎం కెసిఆర్‌ను కలిసిన ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణా తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను తన రాజకీయ గురువు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆరెఎస్ యువనేత మానుకోట జిల్లాకు చెందిన ప్రముఖ ఎన్నారై డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌నందినగర్ కేసీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, తిరుపతి రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఎన్నారై తిరుపతి రెడ్డి సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల మీద పోరాటాన్ని అభినందిస్తూ చిరు సత్కారం చేసారు. అలాగే అమెరికాలో ప్రవాస తెలుగు వారి సమస్యల గురించి వాకబు చేసారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కి మంచి ఫలితాలు రావడం పట్ల కేసీఆర్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అభినందించారు.ఇదే ఉత్సాహంతో రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.త్వరలోనే బీఆరెస్ రాష్ట్ర కమిటీతో పాటు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని కమిటీలను వేసి సమర్థులైన నాయకులకు కీలక పదవులను కట్టబెడుతామని చెప్పారు.ఈ సందర్భంగా ఎన్నారై డాక్టర్ యర్రం రెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణా ఆగమైందని, మళ్ళీ తెలంగాణా గాడిలో పడి అభివృద్ధి చెందాలంటే తెలంగాణా ప్రదాత కేసీఆర్ తోనే సాధ్యమని, తిరిగి బీఆరెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడానికి తమ ప్రవాస తెలంగాణా వాసులంతా కృషి చేస్తారని పేర్కొన్నారు.

# టీచర్ల మనోధైర్యం దెబ్బతింటుంది..

### పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్




**ప్రజాపక్షం/నడికూడ :** భారతదేశ రాజధాని ఢిల్లీలో విద్యా సంస్థల చుట్టూ ఉన్న వీధి కుక్కల లెక్కింపు ఇతర అంశాలకు సంబంధించిన నోడల్ ఆఫీసర్లు గా ఉపాధ్యాయులను నియమిస్తూ ఢిల్లీ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని,ప్రభుత్వ ఆదేశాల మేరకు నార్త్ వెస్ట్ ఎ జోన్లో ని వివిధ స్కూల్లో నుంచి 118 ఉపాధ్యాయులను నోడల్ అధికారులుగా నియమిస్తూ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాలు ఇచ్చారని,వీధి కుక్కల లెక్కింపునకు టీచర్లను ఉపయోగించాలని విద్యాశాఖ డైరెక్టర్ అన్ని జిల్లా విద్యాశాఖ అధికారులకు డిసెంబర్ 5 న సర్కిల్ జారీ చేశారని,ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని ఆదేశాలు ఇచ్చారనీ ఈ ఉత్తర్వులపై పిఆర్టియు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ టీచర్ల మనోభావాలను దెబ్బతీస్తున్న ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఢిల్లీ విద్యా విద్యాశాఖకు విజ్ఞప్తి చేస్తున్నానని ఈ సమాజంలో టీచర్లు ఎంతోమందిని మేధావులు తయారు చేసే టీచర్లను వీధి కుక్కల లెక్కింపుకు ఉపయోగించడం ఎంత వరకు సమంజసమని ఒకవైపు విద్యా వ్యవస్థలో వెనుక బడుతూ ఉంటే కుక్కలను లెక్క పెట్టమనడం సరికాదని ఉపాధ్యాయులు వీధి కుక్కలను లెక్క పెట్టినట్లయితే విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.బోధనేతర పనులకు టీచర్లను వినియోగించడం తమ వృత్తి గౌరవాన్ని దెబ్బ తీస్తున్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు.గతంలో కరోనా సమయంలో బార్ షాపు ల దగ్గర టీచర్లను లైన్లో నిలబెట్టడం కోసం ఉపయోగించారని ఇలాంటి చర్యల వలన టీచర్ల మనోధైర్యం దెబ్బతింటుందని ఇలాంటి సమస్యలు ఇక ముందు కూడా రాకూడదని భావిస్తున్నానని వీధి కుక్కలను లెక్క పెట్ట మనడం సరికాదని కాకుల లెక్క బార్బర్ బీర్బల్ కథ లాగా ఉందని తెలిపారు.

# జనవరి 2న ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చక ఉద్యోగ సదస్సు

### రాష్ట్ర అర్చక ఉద్యోగ జెఎసి చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ప్రాంగణం లో అర్చక ఉద్యోగుల సమావేశం దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు కంచన పల్లి రాజయ్య శర్మ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ దూప దీప నైవేద్య అర్చకుల కోసం చట్ట సవరణ చేసి దూప దీప నైవేద్య అర్చకులను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలి.దేవాదాయ శాఖకు రక్షణ కవచంగా మారిన 30/87 ,2007 చట్టాన్ని, 888 జీ ఓ ను సవరించాలి.6a 6b 6c కాటగిరి దేవాలయాలలో పని చేస్తున్న అర్చక ఉద్యోగులను ఔట్ సోర్స్ మరియు 4 వతరగతి ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. ఈ 3 కాటగిరి దేవాలయాలలో పని చేస్తూ రెగ్యులర్ గాని అర్చక సిబ్బంది ఉద్యోగ సోదరులు సుమారు 8 వేల మంది ఉన్నారని వారికోసం ఈ పోరాటం అని ఆర్భాటాలు లేకుండా సంఖ్య బలానికి అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడానికి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవాలని అన్నారు. 121 జీ ఓ రద్దు పరచడం వలన దేవాలయాలలో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న తాత్కాలిక అర్చక ఉద్యోగ సోదరులు అందరినీ కూడా రెగ్యులర్ చెయ్యాలని కోరారు.బహుముఖ ప్రజ్ఞా శాలులతో కమిటీ నియమించాలని కోరారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

### బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం / వరంగల్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఇటీవల పార్లమెంట్ లో ఆమోదించిన వి బి జి రామ్ జీ వికసిత్ భారత్ రోజ్గార్ యోజన అజీవికా హామీ మిషన్ (గ్రామీణ) బిల్లును రద్దు చేసి గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభలో తీర్మానం చేసి పంపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటి పాముల వెంకట్రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశానికే అవమానం అన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టం వల్ల కేంద్రం నిధులు 60 శాతానికి తగ్గించి రాష్ట్రం నిధులు 40 శాతానికి పెంచడం వలన రాష్ట్రాల ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంపై 1500 కోట్ల రూపాయలు భారం పడే పరిస్థితి ఉందన్నారు .

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాహాయం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండలంలోని బెగ్లూర్ గ్రామానికి చెందిన పొట్లపెల్లి భూలక్ష్మి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.బుధవారం దశదిన కర్మలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజయ్య,ఉప సర్పంచ్ చల్లూరి సదానంద చారి,వార్డు సభ్యుడు రాజయ్య,నాయకులు బుర్రి శివరాజ్,చిప్ప జయంత్,ఆకుల శ్రీధర్ ,పోలు సతీష్,చల్ల హరీష్ పాల్గొన్నారు.

# బొకేలకు బదులుగా విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు, అనధికారులు బొకేలు, పుష్పగుచ్ఛాలకు బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు బొకేలు, పుష్ప గుచ్ఛాలు అందించడం ఆనవాయితీ అని, అయితే వాటికి బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే విద్యా సామగ్రిని అందించడం ద్వారా విద్యార్థులకు ఉపయోగకరమని ఆయన స్పష్టంచేశారు.

# న్యూ ఇయర్‌లో ప్రజల ఆశయాలు నెరవేరాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు కోరుకున్న వారి ఆశలు, ఆశయాలు నెరవేరాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆకాంక్షించారు. నూతన సంవత్సర సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరా నికి గుడ్‌బై చెప్పుతూ నూతన కొత్త ఏడాదిలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషా లతో ఉండాలని ఆయన కోరుకున్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థికి ప్రశంసలు

**ప్రజాపక్షం/మంగపేట:** గణిత ప్రతిభా పాట పోటీ పరీక్షల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక అయినా మంగపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ మంగపేట హైస్కూల్ కి చెందిన పదవ తరగతి తెలుగు మీడియంకు చెందిన షేక్ షిఫా తహసీన్ జిల్లా స్థాయిలో జరిగిన తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం వాళ్లు నిర్వహించిన గణిత ప్రతిభ పాట పోటీల్లో జిల్లా స్థాయి లో మొదటి స్థానాన్ని గెలుపొందినందుకు స్థానిక మండల విద్యాశాఖ అధికారిని పొడెం మే నక అభినందించారు. మంగపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు క్రాంతి నాగేందర్ మధురిమ చంద్రశేఖర్ బృందం అభినందనలు తెలియజేసి షేక్ షిఫా తహసీన్ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో రాణించి మంచి పేరు తేవాలని కోరారు.

# వృత్తి విద్య కోర్సులపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం, కమలాపూర్:** ప్రేమ్ శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కమలాపూర్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులు మీడియా ఎంటర్‌టైన్‌మెంట్, మల్టీ మీడియా అప్పారెల్ (అసిస్టెంట్ ఫ్యాషన్ డిజైనింగ్) లో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూతం పోచంపల్లి నందు కల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను సందర్శించడం జరిగింది. ఈ సమస్త యజమాన్యం వివిధ వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన విషయాలను, నైపుణ్యాలను, మెలుకువలను విద్యార్థులకు వివరించారు. ఈ సమస్త నందు ఎలక్ట్రిషన్, మొబైల్ ఫోన్ రిపేరింగ్, కంప్యూటర్ హార్డ్‌వేర్, సోలార్, ఎలక్ట్రికల్, ఎంబ్రాయిడరీ, టాలీ, జీఎస్‌టి, అకౌంటెంట్స్ మొదలైన 18 కోర్సులను రెసిడెన్షియల్ విధానంలో మూడు నెలల వ్యవధిలో పూర్తిగా ఉచితంగా విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ జి. అనిత పాల్గొన్నారు.

# వాల్మీకి బోయ ఎంప్లాయీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వాల్మీకి బోయ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్ వరంగల్ కమిషనరేట్ డిసిపి రవి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలోముఖ్య సలహాదారు డాక్టర్ మండల సాంబయ్య, అధ్యక్షులు మండల రాజు, ఉపాధ్యక్షులు డాక్టర్ భోగిరాజు, నిగ్గుల చందు, కోశాధికారి పెనుకుల మల్లేశం, కుర్ల రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సాంబయ్య మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీలుగా పరిగణించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థుల ప్రతిభకు ప్రశంశలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థులు ఇటీవలే మనుమకొండలో జరిగిన 69 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో బాగంగా ఇంటర్ డిస్టిక్,స్టేట్ లేవల్ స్పోర్ట్స్ అండర్ 19 సాఫ్ట్ బాల్ టోర్నమెంటులో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న సిహెచ్ స్రవంతి,పి అక్షిత లు తృతీయ స్థానంలో కాంస్య పథకం సాధించి విజేతలుగా గెలుపొందిన సందర్భంగా విద్యార్థులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె స్రవంతి, ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది బుధవారం అభి నందించారు. క్రీడా రంగంలో రాని స్తూ వీరు తమజీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

# జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ హాస్టల్స్‌కు స్వంత భవనాలు నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీఎస్టీ శాఖ మంత్రికి వినతి

**ప్రజాపక్షం/ కాటారం;** జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వినతి పత్రాన్ని అందించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్వరణ కుమ్మరి రాజ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలని,రెగ్యులర్ వార్డెలను నియమించాలని కోరారు.హాస్టళ్లో చదువుకునే విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని వినతి పత్రంలోకోరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.

# రోగులకు ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

### చెల్పూరు సర్పంచ్ కావటి రజిత రవీందర్

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని చెల్పూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను చెల్పూర్ గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందించు సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం ఆసుపత్రిలో నీ మందుల నిలువలను, ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. డాక్టర్ స్వాతి, గౌతమ్,ఆయుష్ డాక్టర్ గీత మేడం, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్స్, టెక్నిషన్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, దారకొండ నాగరాజు, పెరక మనోహర్, కారోబార్ వేణు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంగపేట -ఏటునాగారం ప్రధాన రహదారికి మరమ్మతులు వెంటనే చేపట్టాలి

**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా కూడా మంత్రి సీతక్క ఏటూరునా గారం నుండి మంగపేట కు వచ్చే ప్రతిసారి అదే రహదారి మీదుగా వస్తున్న కూడా ఆమె కంటికి రహదారిపై ఉన్న గుంతలు కనపడడం లేదా మంత్రి అయి రెండు సంవత్సరాలైనా కూడా ఈ ప్రధాన రహదారులను పట్టించుకోకపోవడం సిగ్గు చేటు ములుగు నియోజకవర్గంలోని అతి పెద్ద మండలం అయినా మంగపేట మండలానికి జిల్లా కేంద్రానికి కలిపే ప్రధాన రహదారి ఇదే కావడం ఈ రహదారి వెంబడి ప్రజలందరూ జిల్లా కేంద్రం లోని వివిధ పనులకు గాని హాస్పటల్ కు వెళ్లేట ప్పుడు ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఈ గుంతలలో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడి పోయి యాక్సిడెంట్లు అవుతున్నాయి. అయినా కూడా మంత్రి సీతక్క అతిపెద్ద మండలానికి ఏకైక రహదారిగా ఉన్న ఈ రోడ్లు మరమ్మత్తులు చేయక పోవడం సరైన చర్య కాదు నియోజకవర్గాన్ని విపరీ తంగా అభివృద్ధి చేస్తున్నాము అని చెప్పుకుంటున్న మంత్రి కి ఈ రోడ్డు మీదుగా వస్తున్నా తనకు గుంతలు కనపడడం లేదా అభివృద్ధి చేస్తున్నాము అని చెప్పుకునే మంత్రి సీతక్క ఒక పెద్ద మండలన్ని జిల్లా కేంద్రానికి కలిపే అతి ప్రధానమైన రహదా రిని మరమ్మతులు చేసే పరిస్థితి లేకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. మీరు చేస్తున్న అభివృద్ధి ఎక్కడ ఉంది. అతి పెద్ద మండలాన్ని జిల్లా కేంద్రాన్ని కలిపే అతి ప్రధానమైన రహదారిని మరమ్మత్తులు చేయలేని మీరు ములుగు నియోజకవర్గన్ని అభి వృద్ధి చేశామంటే అంటే ప్రజలు నమ్ముతారా?, మరో 20 రోజులలో ఆసియా ఖండంలో అతిపెద్ద మేడారం మహా జాతర ప్రారంభం కాబోతున్న తరు ణంలో, లక్షలాది మంది ప్రజలు, భద్రాద్రి కొత్త గూడెం, ఆంధ్రప్రదేశ్, చత్తిస్గడ్ ఈ రహదారి మీదుగా లక్షలాది మంది భక్తులు ఆ తల్లుల దర్శ నానికి వస్తుంటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, గుండేటి రాజుయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరెం సంతోష్ తుక్కని శ్రీనివాస్ పప్పు వెంకట్ రెడ్డి చిలకమర్రి రాజేందర్, చీకుర్తి సుధా కర్, పబ్బోజు సత్యనారాయణ, గాదె శ్రీనివాస్ చారి, యాదండ్ల రాజయ్య, చల్లగురుగుల తిరుపతి, పగడాల వెంకట్ రెడ్డి, పంజాల సత్యం, గంగుల శ్రీను ఉడుగుల శ్రీనివాస్, మునిగేలా సాంబులు, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, ముప్పారాపు సందీప్, బీస సాంబయ్య, కొత్త మునిగేలా నరేష్, పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకము

**ప్రజాపక్షం/ గూడూరు/కొత్తగూడ:** ప్రేమ శాంతి మానవత్వ సందేశాన్ని ఏసుక్రీస్తు ప్రపంచానికి చాటడని ఆయన బోదనలు నేటి సమాజానికి మార్గ దర్శకమని కొత్తగూడ ఎస్సై రాజుకుమార్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈసందర్భంగా అన్ని మతాలు సౌభ్రాంతుత్వం సామాజిక ఐక్య తను చాటాలని అన్నారు. యేసు క్రీస్తు ప్రపంచానికి ప్రేమను చాటాడని మనం కూడా ఒకరికి ప్రేమను పంచే విషయంలో ముందుండాలని అన్నారు. కాగా కేక్ కటింగ్ నిర్వహించి క్రిస్మస్ గీతాలు వేడు కకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక ప్రజాప్ర తినిధులు క్రైస్తవ సంఘ నాయకలు యువత మహి ళలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో మండల తాహశిల్తార్ పరమేష్ జూనియర్ అసి స్టెంట్ జిపిఓలు డిసిసి నాయకలు ఎల్లేషా సామ్యూ ల్సన్ ములుగు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గోన్నారు.

## హోటల్ అశోక గ్రాండ్‌నీ ప్రారంభించిన మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/మంగపేట/ఏటూరునాగారం:** ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్ప అశోక్ మండల కేంద్రం లోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన హోటల్ అశోక గ్రాండ్ నీ బుధవారం రిబ్బన్ కట్ చేసి వారికి శుభాకాం క్షలు తెలిపారు. వారు ప్రారంభిస్తున్న వ్యాపారంలో ఉన్నతంగా ఎదగాలని వారికి వారి కుటుంబానికి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇటీవలే జరిగిన సీఎం కప్ 2025 గేమ్స్ లో జరిగిన పోటీల్లో గెలుపొందిన కరాటే క్రీడాకారు లకు మంత్రి సీతక్క చేతుల మీదుగా నగదు బహుమతి అందచేశారు. వారు జాతీయ స్థాయిలో కూడా రాణించి ములుగు జిల్లాకి మంచి పేరు తీసుకురావా లని క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచం దర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, పంచాయతీ రాజ్ డైరె క్టర్ గుమ్మడి సోమయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం కొత్తపాలకులకు స్వాగతం పలుకుతుంది

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వ్యాప్తంగా కొత్త సంవత్సరం నూతన పాలకులకు స్వాగతం పలుకుతుంది. సార థ్యంలో ఎన్నికైన గ్రామ సర్పంచ్లలు దారవత్ బాలజి బండి కృష్ణి అజ్మీర రమేష్ భూక్య మంగీలాల్ దారవత్ రాజు అజ్మీర భరత్ బానోత్ మహేష్ బానోత్ పన్నంచం దర్ వాంకుడోత్ మౌనిక దారవత్ కమల కొట్టెం వసంత రేగ సుజాత బట్టు మౌనిక గుగులోత్ నీల భూక్య సత్తమ్మ భూక్య జ్యోతి బానోత్ రమ సనుప సుజాత తేజా వత్ శిరిష బానోత్ మమత బోడ సుమిత్ర బోడ కవిత గుగులోత్ సరిత బానోత్ సుజాత వివిధ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సర్పంచ్లు సారథ్యంలో అభివృద్ధి సాధ్యపడుతుందని 2026 వ సంవత్సరం అంతా మంచే జరుగుతుందని గ్రామ సర్పంచ్లు ఆశాభావం వ్యక్తం చేస్తు న్నారు.అయితే గ్రామసర్పంచ్లు ముందు అనేక సమ స్యలు ఎదురు పడుతుండడంతో ఎలా సమస్యలు అధిగ మించాలో కొత్త ఆలోచనలతో ముందు కోళ్లాలి అయితే నూతన సర్పంచ్లు ఎక్కువగా యువత ఉండడంతో ఈసారి గ్రామ సర్పంచ్లు పాలనలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి వెళ్తాయని ప్రజలు ఆశి స్తున్నారు.గూడూరు ప్రజలకు నూతన సంవత్స శుభాం క్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలునాయక్ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల మేజర్ గ్రామపంచాయతీ ప్రజలందరికీ నూతన సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలునాయక్ శుభాకాంక్షలు తెలిపి 2026 సంవత్సరం గూడూరు గ్రామ ప్రజలకు అంత మంచే జరగాలని కోరుకున్నారు తమ ఇంటి ఆడబిడ్డగా చేర్చుకొని గెలిపించి ఐదు సంవ త్సరాల బాధ్యతను ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలు పుతూ ఈనూతన సంవత్సరములో గూడూరు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందు కెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలం లో సోములగడ్డ క్రాస్ పీఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీ గోవిందరావుపేట ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ ఆవిష్కరించినారు గోవింద రావుపేట మండలంలోని వివిధ గ్రామాల నుంచి రెడ్డి బంధువులందరూ



పురుషులు మహిళలు హాజరు అయినారు నూతనంగా ఎన్నుకోబడిన ఉప సర్పంచ్ లను వార్డ్ మెంబర్లను శాలు వాలతో సత్కరించినారు జనవరి11న ఓసి సింహ గర్జన చలో వరంగల్ మీటింగ్ కు వెయ్యిల సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని జనార్ధన్ రెడ్డి కోరారు గోపు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటుకు కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా గోపు జయపాల్ రెడ్డి అప్పమ్మ రాంరెడ్డి బుట్టం మాధవరెడ్డి పిట్టా శ్రీనివాస్ రెడ్డి పల్లె జయపాల్ రెడ్డి కొమురెల్లి భూమిరెడ్బి బద్ధం సుదర్శన్ రెడ్డి రెడ్డి సంధ్య రెడ్డి ఇదినూరి వెంకటపాపి రెడ్డి పాశం మధవరెడ్డి బొబ్బ మధుసూదన్ రెడ్డి పిన్నింటి మధుసూదన్ రెడ్డి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి రెడ్డి అంతి రెడ్డి సత్యనారయణరెడ్డి మల్లారెడ్డి లింగారెడ్డి యాదగిరి రెడ్డి వెంకట పాపిరెడ్డి సుధాకర్ రెడ్డి సంజీవ రెడ్డి మధుసూ దన్ రెడ్డి గోవిందరావుపేట మండలంలోని రెడ్డి బంధు వులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఇంటర్నే షనల్ లయన్స్ క్లబ్ 320ఎఫ్ గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, వరప్రసాద్‌లు అన్నారు. బుధవారం పట్టణ తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ప్రముఖ వైద్యులు తొర్రూరు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్య క్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ సభ్యులు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబా బాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320ఎఫ్ గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, వర ప్రసాద్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ చైర్మన్ సంయుక్తంగా మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. రక్తదాన శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించి అవసరార్తు లకు, ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకు, శస్త్ర చికిత్సలో అవసరైన రక్తాన్ని ఇవ్వడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడినట్లు అవుతుందన్నారు. ఆరోగ్యవంతులు సంవ త్సరంలో కనీసం మూడుసార్లు అయినా రక్తదానం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320ఎఫ్ వీడీజీ వన్ లయన్ ఎన్.సుధాకర్‌రెడ్డి, వీడీజీ టు హరికిషన్‌రెడ్డి, కె.రాజేంద ర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహారావు, పూర్వపు అధ్య క్షులు గంజి విజయపాల్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## విద్యారంగా సమస్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వినతి పత్రం



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఎస్సీ గర్ల్స్ కళాశాల హాస్టల్ కు మంత్రి అడ్లూరీ లక్ష్మణ్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పర్యటించారు. రెండు రోజుల క్రితం జరిగిన సంఘ టన పై వారు విద్యార్థులతో మాట్లాడిన అనంతరం భూపాలపల్లి జిల్లా విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్, ఏఐవై ఎఫ్, డిఐవైఎఫ్ ప్రజా సంఘాలు విద్యారంగ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, భూక్యా నవీన్ నాయకులు మాట్లాడుతూ వరుసగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్టల్ లో చదువు తున్న విద్యార్థులకు తరచూ ఫుడ్ పాయిజనింగ్, విద్యార్థినిలపై దాడులు, కరెంటు షాక్ ఇతర సంఘటనల వల్ల అధికారుల లోపం స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. కేవలం జిల్లా అధికారుల నిర్లక్ష్యం వల్లనే తరచూ ఇలాంటి ఘటన జరుగుతూ విద్యార్థులు ఆవే దన గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను కేటా యించినప్పటికీ ఎవ్వరు కూడా నెలలో కనీసం ఒక్కరోజు కూడా హాస్ట లకు రాకపోవడం, వారి సమస్యలు తెలుసుకోకపోవడం చాలా బాధా కరమని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని అధికారులు, విద్యార్థి యువజన సంఘాలతో కమిటీ వేసి ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. జిల్లాలో వారానికి ఒకసారైనా కలెక్టర్ ప్రతి ప్రభుత్వ హాస్టల నుపర్యటించా లని డిమాండ్ చేశారు.

## భూ సేకరణ అదనపు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా డీఎస్ వెంకన్న

**ప్రజాపక్షం/స్టేషన్‌ఘన్‌పూర్:** జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డీఎస్ వెంకన్న భూ సేకరణ విభాగం 2 జనగామ జిల్లా ప్రత్యేక భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా సిబ్బంది డీఎస్ వెంకన్నను సిబ్బంది మొక్కను అందచేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సీహెచ్ జగన్, నాయబ్ తహసీల్దారు శ్రీకాంత్, సీనియర్ నాయకుడు అర్జున్, సీనియర్ సహాయకుడు విష్ణువర్ధన్ రావు, కంప్యూటర్ ఆపరేటర్లు రాజశేఖర్, సంపత్‌కుమార్, సర్వేయర్ రాములు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిసిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/తొర్రూరు :** టీపీటీఎఫ్ తొర్రూరు మండల శాఖ ఆధ్వ ర్యంలో 2026 నూతన సంవత్సర సంఘ క్యాలెండర్‌ను జెడ్పీహెచ్ ఎస్ తొర్రూరు హైస్కూల్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యాయగర్శిని సంపాదకవర్గ సభ్యులు సూరం ఉపేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ టీపీటీఎఫ్ ప్రభుత్వ పాఠ శాలలను పరిరక్షించడానికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఉపా ధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయా లని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు వెంటనే విడుదల చేసి పీఆర్‌సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కొండం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్, సంపత్, కృష్ణ, వీరన్న, అశోక్, కుమార్, వెంకన్న, సబియా భాను, జ్యోతి, ప్రవీణ్, బాలు, మనోజ్, ప్రసాద్, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ సంకీర్త్ గౌడ్‌ను కలిసిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బుర్ర రమేష్ గౌడ్

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ఇటీవలే నూతనంగా జయశంకర్ జిల్లా ఎస్పీ బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్ గౌడ్ ను జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్ర యువ సేన నాయకులు శ్రీకాంత్ పటేల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# లెక్కలు మారాలి..పాత మాదిరిగా కాదు.. పరిగెత్తుతాం..పరిగెత్తిస్తాం

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కలసికట్టుగా కృషిచేయాలి

### డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి

**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్‌లో మార్పు మొదలైందని.. లెక్కలు మారాలని..పాత మాదిరిగా కాకుండ వచ్చే ఎంపిటిసి.జెడ్పిటిసి,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు సూర్యవర్మ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ పార్టీ మీద అభిమానంతో పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఇలాకాలో 94 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నట్లు తెలిపారు. తమకు మాజీ మంత్రి హరీష్‌రావు లెక్క కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామన్నారు. తాను ఉరకటానికి రెడిఅని ..అలాగే ప్రతిపక్షాలను ఉరికించటానికి రెడిగా ఉంటానని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైతం సిద్ధంగా ఉండాలన్నారు.సీనియర్లను నామినేటేడ్ పోస్టుల్లో నియమించేందుకు కృషి చేస్తానన్నారు. యువతరం ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటుతానన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ నియామకం జరుగలేదని, జనవరీలో కొత్త కమిటీలను ఇక్కడ వేయటానికి కృషిచేస్తామన్నారు. వారం రోజుల్లో సిద్దిపేటలో మూడు రోజుల ఉండి నియోజకవర్గంలో పర్యటిస్తానన్నారు. జిల్లాలో గెలిచిన సర్పంచ్‌లను సిఎం రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లి కలిపిస్తానన్నారు. సిద్దిపేటలో ఏలాంటి గ్రూపులు లేకుండ అందరిని కలుపుకొని పనిచేస్తానన్నారు. సీనియర్లను అభిప్రాయాలకు విలువనిచ్చి..సరికి సముచిత గౌరవం కల్పించేందుకు కృషిచేస్తానన్నారు. ఎంపిటిసి,జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి కృషిచేసిన వారికి ప్రాధాన్యత ఇచ్చి టికెట్లు కేటాయిస్తామన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయటమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఆర్టీవి సభ్యుడు డాక్టర్ సూర్యవర్మ, నాయకులు గుండేటి శ్రీనివాస్. చంద్రశేఖర్, మార్క సతీష్,మంద పాండు. సదాశివరెడ్డి, బుచ్చిరెడ్డి, జిత్తు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** టిఎస్ పిఆర్‌టియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం జగదేవ్‌పూర్‌లోని మండల వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. మండల విద్యాధికారి సైదులు, పిఆర్‌టియు పత్రికా సంపాదకవర్గ సభ్యులు పి. రామకృష్ణారెడ్డి 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, ప్రధానకార్యదర్శి బొద్దు నాయక్, రాష్ట్ర అసోషియెట్ అధ్యక్షులు రఘురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మండల అసోషియెట్ అధ్యక్షులు నగేష్, ఉపాధ్యక్షులు భగవాన్‌రెడ్డి, సీనియర్ నాయకులు జయపాల్‌రెడ్డి,శ్రీనివాస్, మాణిక్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు నరేందర్‌ని కలసిన కాంగ్రెస్ నేత



**ప్రజాపక్షం/సిద్దిపేట :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని సిద్దిపేట కాంగ్రెస్ నేత,పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం బుధవారం మర్యాద పూర్వకలిసారు. ఆనంతరం ప్రభుత్వ సలహదారుడు వేంనరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ నేత దరిపల్లి చంద్రం శాలువాతో సన్మానించారు.సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై ఆరా తీసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహదారుడు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ అన్ని చర్యలకు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధి కొరకు కృషిచేసిన వారికి నామినేటేడ్ పోస్టుల్లో తగు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఇటివల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సిద్దిపేట ఫలితాలు ఆశీన ంత స్థాయిలో రాలేదని మరింత పుంజుకోవాల్సిన అవసరం ముందన్నారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కలసికట్టుగాకృషిచేస్తామన్నారు. నియోజకవర్గంలో గ్రూపులకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి ప్రణాళిక కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో వార్డుల విభజన సరిచేసి సంఖ్యను పెంచాలి



**ప్రజాపక్షం/హుస్నాబాద్:**హుస్నాబాద్ పట్టణంలోని వార్డుల విభజన సరిగాలేదని వాటిని వెంటనే సరి చేసి వార్డుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తు బిఅర్ ఎస్ పార్టీ నాయకులు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి బుధవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నిక నోటీఫకేషన్ విడుదల చేసి సందర్బంగా పట్టణంలోని పెరుతున్న జనాభకు య అనుగునంగా వార్డుల విభజన సరిగాలేదని వార్డుల్లో అభివృద్ధి పనులు చేయాలంటే ఇద్దరి కౌన్సిలర్లును అడగ వలసి వస్తుందని అన్నారు. అందులో వార్డులోని ఓటర్లు ఒక చోట వారు నివాసం ఉండేది మరో చోట ఉందని తెలిపారు. గతంలో కంటే నేడు పట్టణంలోని ఓటర్లు సంఖ్యపెరిగిందని వారికి అనుగునంగా వార్డుల విభజన చేసి ఒక పద్దతి ప్రకారం ఒకే వరుసలో వార్డులో ఉండే విధంగా సరిచేయాలని కమీషనర్‌ను కోరారు. పట్టణంలోని వలస వారు, పట్టణంలోని స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఉండే వారి సంఖ్య పెరిగిందని అలాగే పలు వార్డులో కొ ంత మంది చనిపోయిన వారిని తొలగించకపోవడం కొత్త వారికి నమోదు చేయక పోవడం ,పట్టణంలోని ఎక్కువ ఓట్లు ఉన్న వారి కుటుంబ సభ్యుల బంధువుల పేర్లను నమోదు చేసుకుని పెట్టడం లాంటి వి ఎక్కువ గా ఉన్నయని గుర్తు చేశారు. ఈ లాంటి తప్పులన వెంటనే సవరించి నూతన ఓటర్లు జాబిత విడుదల చేయాలని కమీషనర్‌ను అయన కొరారు. ఈ కార్యక్రమంలోబిఅర్ ఎస్ పార్టీ నాయకులు బోజ్జ హరీశ్, ముల్కి మోహన్ రెడ్డి, యాస శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మేకల వికాస్ యాదవ్, లు పాల్గోన్నారు.

## ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో 140 మంది రక్తదానం

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆద్వర్యంలో బుదవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ ఎస్ ఎస్ ఆద్యాపక విద్యార్థి సమన్వయకర్తలతో కలిసి గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్మ ఈ శిబరాన్ని లాంచనంగా పారంభించారు. దాదాపు 140 మంది విద్యార్థి స్వచ్చంద సేవకులు ఈ శిభిరంలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. దాతలకు ఎన్టీఆర్ ట్రస్టు ప్రశంసా పత్రాలను ప్రధానం చేయడంతో పాటు రిప్రెప్ మెంట్లను కూడా అందజేసింది. ఇటువంటి నిస్వార్థ చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా ఇతరులు ముందుకొచ్చి సమాజ






హితానికి దోహదపడేలా ప్రేరేపిస్తాయని నిర్వహకులు విద్యార్థుల దాతృత్వాన్ని ప్రశించారు. రక్తదానం నిజంగ ప్రాణదానం వంటిదని ఇది వ్యక్తులను సమాజాన్ని బలోపేతం చేసే ఒక నిస్వార్థమైనచర్యగా వారు అభివర్ణించారు.

**హత్నూర:**హత్నూర మండలంలో నూతనంగా ఏర్పడ్డ నవాబు పేట పాలక వర్గం బుదవారం నాడు ఎస్సై శ్రీదర్ రెడ్డి ని మర్యాదపూర్వకగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ పాలక వర్గం గ్రామాభివృద్ధికి కృషి చేయాలని గ్రామంలో శాంతి భద్రతలను నెలకొల్పాలని అలాగే వారికి అబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎరుకల బుచ్చయ్య, ఉప సర్పంచ్ జక్కుల బాలయ్య, వార్డు సభ్యులు మాజీ సర్పంచులున్నారు.

## మృతుల కుటుంబాలకు సహకారం అందిస్తా



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు నా వంతు సహకారం అందిస్తానని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన రాధమ్మ,ముత్యాల నర్సవ్వలు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని బుధవారం వారి కుటుంబాలను గ్రామ సర్పంచ్ సంగు పురేందర్‌తో కలిసి రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. అలాగే కొనాయిపల్లి గ్రామానికి చెందిన దువ్వల నవీన్ అకాల మరణం బాధాకరమని, వారి కుటుంబాన్ని పరామర్శించి,తక్షణ సహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న సిద్దిన్నసేట గ్రామానికి చెందిన గజ్జెల బాస్కర్‌రెడ్డిని పరామార్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దువ్వల మల్లయ్య, నిమ్మ విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశం గౌడ్,తిరుపతి, రాజిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టలమందు పంపిణీ



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామంలో గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల మందును బుధవారం గ్రామ నూతన సర్పంచ్ బర్మా రాజమల్లయ్య ఆద్వర్యంలో గ్రామ పశువైద్యాధికారి డాక్టర్ సాజిత్ ఆలీ 3 వేల జీవాలకు మందులు పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ టి. సిద్దులు, వార్డు సభ్యులు రాజు, మనోజ్, రమేష్ మరియు లలీత, మాజీ పాక్స్ డైరెక్టర్ దేవుదాసు, బిఆర్ఎస్ నాయకులు రమేష్, పరపతి సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు. లక్ష్యాలతో ముందకు సాగాలని, మీ అందరికి మంచి జరుగాలని నూతన సంవత్సరంలో ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు, వెల్లివిరాయాలని ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడుపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు. యువత నూతన లక్ష్యాలు ఎంచుకొని వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందకు సాగాలని హరీష్‌రావు కోరారు. మీరు ఏర్పరచుకొన్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలన్నారు. 2025 నూతన సంవత్సర వీడ్కోలు పలుకుతూ 2026లోకి అడుగుపెడుతున్న వేళ అందరికి శుభం కలుగాలని కోరుకుంటూ మరోక్కసారి అందరికి హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..

### టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రాబోయే మున్సిపల్,ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందని టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం,ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో దరిపల్లి చంద్రం మార్యాదపూర్వకంగా కలిసి సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## చదువులతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** చదువులతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, పేదరికం చదువులకు అడ్డుకాదని శ్రీ చై తన్య పాఠశాల ప్రిన్సిపల్ సునయన అన్నారు. సిద్దిపేట శ్రీ చైతన్య పాఠశాల (ఐపిఎల్) పూర్వ విద్యార్థులు ఇటీవల ఐఐటీ, ఐఐఐటీ, ఎన్ఐ టీ, ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీఎం నాగేందర్, చైర్మన్ శ్రీ ధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం మధుసూదన్ రె డ్డి, రాంబాబు, అనిల్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## నస్కల్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం




**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బుధవారం గ్రామ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ ఆధ్వర్యంలో మహిళా గ్రూప్ సంఘాల వారికి వృద్ధులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మొహమ్మద్ రహీం, మహిళా గ్రూప్ సంఘం మహిళలు హేమలత, నాగరాణి, దేశెట్టి లింగం, మన్నె రవి, తదితరులు పాల్గొన్నారు.

## చలో కొండగట్టు పర్యటన

**ప్రజాపక్షం/కాగజ్ నగర్:**జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టనున్న కొండగట్టు పర్యటనను విజయవంతం చేయాలని జనసేన నాయకులు కోరారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో చలో కొండగట్టు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండగట్టు అంజన్న సన్నిధిలో రూ. 35.19 కోట్లతో నిర్మించనున్న 96 సత్రం గదుల పనులకు పవన్ కళ్యాణ్ భూమిపూజ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు రామ్ తాళ్లూరి, సాగర్, శంకర్ గౌడ్, మహేందర్ రెడ్డి, మంథని నియోజకవర్గ ఇంఛార్జి మాయ రమేష్, స్థానిక నాయకులు ప్రవీణ్, వినేష్ రెడ్డి, సాయి, రాజేష్, బాలేష్, సాయి చరణ్, అనిల్, చందు, లడ్డు, సాయికిరణ్, అరుణ్, పండు, గణేష్, పెరుగు మనీష్ పాల్గొన్నారు.

## నూకల రమేష్‌కు కార్పొరేషన్ పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/మందమర్రి:** పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నూకల రమేష్‌కు తగిన కార్పొరేషన్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. బుధవారం మందమర్రి పాత బస్టాండ్ వద్ద నూకల రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రమేష్ అహర్నిశలు శ్రమించారని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడం పార్టీ సంప్రదాయమని, పెద్దలు ఇచ్చిన మాట ప్రకారం ఆయన సమర్థతకు తగిన పదవిని కట్టబెట్టాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. అన్నదాన కార్యక్రమంలో పేదలు, కూలీలు, ప్రయాణికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## రహదారి భద్రతలో అందరూ భాగస్వాములు కావాలి

### నేటి నుంచి జనవరి 31 వరకు జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి:**రహదారి భద్రతలో అందరూ భాగస్వాములు కావాలని,నేటి నుంచి జనవరి 31 వరకు జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలు జరుగునని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా జాతీయ రహదారి భద్రతా మాసాన్ని జనవరి 1 నుంచి 31 వరకు జిల్లాలో విస్తృతంగా నిర్వహింస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రహదారి భద్రతా మాసంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన ఎన్‌పోర్స్ మెంట్ శిక్షణ ,తనిఖీలు సమీక్ష, సమావేశాలు వంటి కార్యక్రమాలతో కూడిన31 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 1న రహదారి భద్రతా మాసాన్ని అధికారికంగా ప్రారంభించి రహదారి భద్రతపై ప్రతిజ్ఞ పోస్టర్లు బ్యానర్ల ఆవిష్కరణ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తదుపరి రోజుల్లో సిట్‌బెల్ట్ వినియోగం ,హెల్మెట్ తప్పని సరి ,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అధిక వేగం వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం వంటి అంశాలపూ కళాశాల విద్యార్థులతో ర్యాలీలు,నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. హెవీ వెహికల్స్ ,ఆటో డ్రైవర్లకు ఆరోగ్య కంటి పరీక్షు నిర్వహణకు క్యాంపులను ఏర్పాటు చేయనున్నట్లు పాఠశాలల మేనేజ్మెంట్‌కు పాఠశాలల మేనేజ్మెంట్‌కు పాఠశాలల బస్సుల సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రహదారి భద్రతా థీమ్‌తో బాబ్లూ ప్రదర్శన ఏర్పాటు చేసి వాహనదారులకు రిఫ్లక్టివ్ స్టికర్లు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ వైద్య శాఖ సహకారంతో ప్రజలకు డ్రైవర్లకు ప్రథమ చికిత్స అత్యవసర స్పందనపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి 29 న మీడియా ,స్టెక్‌హోల్డర్ సమావేశం నిర్వహించి చేపట్టిన కార్యక్రమాల వివరాలు, విజయగాథలు, గణాంకాలను వెల్లడించనున్నారు. జనవరి 31 న వాలెడెక్టరీ ఫంక్షన్ నిర్వహించి ఉత్తమంగ పనిచేసిన అధికారులు వాంటీర్లు, పాఠశాలలు డ్రైవర్లు సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ రహదారి భద్రతా మాసం కార్యక్రమాలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ట్రాపిక్ నిబంధనలు పాటిస్తూ బాద్యత యుతంగా వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## సేవలతోనే...సమాజంలో ఉద్యోగులకు గౌరవం



**ప్రజాపక్షం/గజ్వేల్:**గ్రామీణ ప్రాంత పేదలకు మెరుగైన సేవలందించడంతోనే ప్రభుత్వ ఉద్యోగులకు గౌరవం, గుర్తింపు దక్కుతుందని ఎంపీడీఓ మచ్చేందర్ స్పష్టం చేశారు. బుధవారం వర్గల్ మండలం గౌరారం లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన పదవి విరమణ, అభినందన, సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత 32 ఏళ్లుగా వివిధ హోదాలలో పనిచేసిన తనకు ఎంతో సంతృప్తి ఉందని, అయితే పదవీకాలంలో అందించిన సేవలు ఎప్పుడూ గుర్తుండి పోతాయని చెప్పారు. క్రింది స్థాయి సిబ్బంది అందించే సేవలతోనే ఉన్నతాధికారులకు మంచి పేరు వస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పథకాలు పేదలకు చేరే విధంగా దృష్టి పెట్టాలని అన్నారు. తన ఉద్యోగ జీవితంలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉందని, తద్వారా గ్రామీణ ప్రాంతాల పేదలకు సేవలు అందించగలిగినట్లు పేర్కొన్నారు. తన ఉద్యోగ జీవితంలో సహకరించిన ప్రతి ఉద్యోగికి ఆయన కృతజ్ఞతలు తెలపగా, ఇంతకాలం దూరంగా ఉన్న కుటుంబ సభ్యులతో గురువారం నుండి సంతోషంగా గడపనున్నట్లు వివరించారు. కాగా మొదటగా ఆర్డిఓ చంద్రకళ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఉద్యోగ సంఘాల నేతలు రామచంద్రం, సందీప్, స్వామి, బాబు రావు, తదితరులు పదవీ విరమణ పొందుతున్న ఎంపీడీఓ మచ్చేందర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను వారు గుర్తుచేశారు.

## అక్రమ కుల్చవేతలపై మున్సిపల్ కమీషనర్‌పై చర్యలు తీసుకోండి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గత రెండు సంవత్సరాలగా రామగుండం నియోజకవర్గం లో చట్టాన్ని తుంగలో తోక్కుతూ ఇష్టానుసారంగా దుకణాల కుల్చివేతలు జరిగుతున్నయని అక్రమ కుల్చవేతలపై రామగుండం మున్సిపల్ కమీషనర్ అరుణ శ్రీ పై చర్యలు తీసుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ కమీషనర్ పై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అక్రమ కుల్చవేతలు చేపడుతున్నరని కుల్చవేతలు ఎందుకు చేస్తున్నారో ఎంత చేస్తున్నరో చెప్పకుండా మున్సిపల్ కార్పోరేషన్ ఇష్టం వచ్చినట్లు కుల్చేస్తున్నరన్నారు. ఈ ప్రాంతంలో 43 మైసమ్మ గుళ్లను కుల్చివేసారని ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. చిరు వ్యాపారుల దుకాణాలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా వారి జీవితాలను రోడ్డుపై పడవేసారని అన్నారు. అక్రమ కుల్చివేతలు చేపడుతున్న కమీషనర్ అరుణ శ్రీ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు ,మారుతి ,నీరటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ కార్మికుడికి అవమానం

**ప్రజాపక్షం/కాసిపేట :**మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై పదవీ విరమణ కార్మికుడికి జరిగిన సన్మాన కార్యక్రమం తీవ్ర విమర్శలకు దారి తీసింది. 35 సంవత్సరాల పాటు సంస్థ కోసం అంకితభావంతో పనిచేసిన రాజయ్యకు కనీస ఏర్పాట్లు, వేదిక లేకుండా రోడ్డుపైనే సన్మానం చేయడంపై తోటి కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ఈ ఘటనలో గని అధికారులు, గుర్తింపు సంఘం నాయకుల తీరుపై వారు మండిపడ్డారు. ఇంత కాలం సంస్థ కోసం పనిచేసిన కార్మికుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అని నిలదీశారు. గనిలో ఉన్న పాత వేదికను కూల్చివేసి నూతన నిర్మాణం ప్రారంభించినప్పటికీ, వాస్తు సరిగా లేదని మందమర్రి ఏరియా జిఎం పనులను నిలిపివేశారని గని మేనేజర్ తెలిపారు. సన్మాన కార్యక్రమం ఉన్న విషయం తెలిసినా కనీసం తాత్కాలిక వేదిక ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని కార్మికులు ఆరోపించారు. ఇంటి వద్దనే సన్మానం చేసుకుంటే గౌరవంగా ఉండేదని, గనికి పిలిచి రోడ్డుపై నిలబెట్టడం అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## నెలరోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ పి. పరితోష్ ఫంకజ్ తెలిపారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు అనగా జనవరి 1వ తేది నుండి 31 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిదులు వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్ సభలు సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాదనాన్ని నష్టం కల్గించే ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిదులు వివిధ సంఘాల నాయకులు , ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబందిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వైకుంఠేకాదశి వేడుకల్లో భక్తి పరవశ్యం



**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో వైకుంఠేకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం బాలమణి ఆధ్వర్యంలో రామాలయం ప్రాంగణంలో స్వామి వారి పల్లకి సేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి నామ స్మరణతో ఆలయ వాతావరణాన్ని ఆధ్యాత్మిక కాంతులతో నింపారు. స్వామి వారి దర్శనం కోసం కుటుంబ సమేతంగా విచ్చేసిన భక్తులు పల్లకి సేవలో పాలుపంచుకొని భక్తి పరవశంలో తేలియాడారు ఈ పవిత్ర సేవ కార్యక్రమం భక్తులందరికి ఆధ్యాత్మక ఉల్లాసాన్ని పంచుతూ విజయవంతంగా ముగిసింది. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు ,సేవా వలంటీర్లు కృషి చేశారు.

## గొల్లపల్లి అంగన్వాడీలో నూతన సంవత్సర వేడుకలు




**ప్రజాపక్షం/కొండాపూర్:**కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ అరుణ ఆద్వర్యంలో బుదవారం నూతన సంవత్సర వేడుకలను చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు 2025 సంవత్సరానికి వీడుకోలు చెప్తూ 2026 కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆట పాటలతో సంబురాలు జరుపుకున్నారు.

## జిల్లా రెవెన్యూ ఆధికారిగా ఆర్ పాండు బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/ సంగారెడి:**జిల్లా రెవెన్యూ అధికారిగా ఆర్ పాండు బుదవారం భాద్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు తెలసిన సమాచారం ప్రకారం జిల్లా రెవెన్యూ ఆదికారిగా బాద్యతలు తీసుకున్నట్లు తెలిసింది.